Regd No. H. 45 M. 3813

గోలకొండపత్రిక

గోలకొండ పత్రికాలయం.

గోలకొండ పత్రికాలయము

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ● స్వభాను ఆషాఢ బ ౧౦ మసోవారము ● సంచిక ౮౯

రష్యాలో జర్మనుల క్రొత్త దండయాత్ర

రష్యనుస్థానాలు కొన్నిచోట్ల భేదించబడినవి

పసిఫిక్‌లో మరి రెండు ప్రదేశాలు అమెరికనుల వశమగుట

రష్యా.

[illegible]

రష్యా సరిహద్దులో జపాను సేనలు

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

శాంతినపన్నలతో ఇంగ్లాండుచైనాల సహకారము

చైనాకు చర్చిలుగారి సందేశము

[illegible]

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర ఆషాఢ శు॥ ౧౦ సోమవారము

రైల్వే ఆదాయము

మన హైదరాబాదు సంస్థానానికి కొన్ని యేండ్లనుండి సొంతము రైలున్నది. పూర్వము కొత్తగా రైల్వేలైను హైదరాబాదు సంస్థానము గుండా బొంబాయి మద్రాసు సుబాలకు కలిపినప్పుడు ఈలైనును ఇంగ్లండులోనుండే ఇంగ్లీషు కంపెనీలవారు వేయించి వారే లాభాలను పంచుకొంటు వచ్చినారు. మనరైల్వేకొన్ననాడు కొన్ని ఆక్షేపణలుజరిగెను. అందులో ముఖ్యమైనఆక్షేపణ, కంపెనీవారి [illegible] కాలము పూర్తికాకముందే మూడు నాలుగేండ్లకుముందే కొన్నికోట్లరూపాయీలు వారిచేతులోబెట్టి రైల్వేలైనులు కొనవలసినంతటి తొందర, ప్రమాదము, ఏమిటి? అనునట్టిది. ఆయాక్షేపణము సమంజసముగానే యుండినది. ఇప్పుడా పాతకథఅంతా మళ్లీయెందుకు ముందువేసుకొనవలెను? గత గోష్ఠితో మనకేమి సంబంధములేదు లెండి.

రైల్వేలవల్ల లాభాలేకాని నష్టాలెన్నటికిన్నీ యుండవు. అందులో హిందూస్థానీ రైల్వేలలో మరీలాభాలు ఉంటవి. జనసామాన్యము తీర్థయాత్రలకని కుంభమేళాలకని, పర్వదినాలకని, గ్రహణాలకని, మొక్కుబడులకని, ఉరుసులకని లక్షలలక్షలుగా కదలిపోతుంటుంది. అట్టి సమయాలలో గొర్లగుంపునకైనా కొంత ఆత్మగౌరవముంటుందేమోకాని యీ యాత్రికుల గుంపున కెంతమాత్రమూ అభిమానము కూడా ఉండదు. పశువులకన్న హీనముగా వారిని రైలుడబ్బాలలో పార్సలుచేసి ఎగుమతి దిగుమతి చేయుచుందురు. అనగా సౌకర్యాలివ్వకున్నా జనుల నుండి రైల్వేవారికి ఆదాయము సంపూర్ణముగా లభించుచుండును. ఇక వ్యాపారంకూడా అంతే.

మన హైదరాబాదురైల్వేనుండి గత సంవత్సరము మంచి లాభాలువచ్చినవి. హైదరాబాదులోరైల్వేశాఖలో ఇప్పుడు రైళ్లున్నా, బస్సులున్నా, విమానాలున్నా చేరినవి. ఇకముందు విమానాల ప్రాముఖ్యము చాలా మించిపోవునని అంటున్నారు. కావచ్చును. ఇప్పట్లో వాటివలన లాభముకానరాదు. యుద్ధానికిమాత్రము అవి చాలాపనికి వచ్చుచున్నవి [illegible]. బస్సులనుండికూడా అపారమైన లాభాలు రైల్వేవారికి కలుగుచున్నవి. కాని ఈ సందర్భములో ఒకమాట చెప్పవలసియున్నది. పలుసారులు మాపత్రికలో రైల్వేబస్సులను నడపువారిని గురించిన మొరలు ప్రకటింపబడెను. ప్రయాణీకులమీద గుర్రుమనుట, వారిని కష్టపెట్టుట, బస్సులను కొన్ని అంచెలలో కొన్నిమారులు ఆపకుండా వెళ్లిపోవుట ఇట్టి మొరలెన్నియో వినవచ్చెను. బస్సులనునడుపు అట్టిఅధికారులనెంటనే ఉద్యోగాలనుండి పూర్తిగా తొలగించి (డిస్మిసుచేసి) కఠినచర్యను రైల్వేవారు అవలంబించి ప్రజలనందరికిని తెలియునట్లుగా పత్రికలలో ప్రకటింపవలెను. ప్రజలకు అన్యాయ, అన్యాయము చేయుటకు బస్సు కర్తకు అణుమాత్రము కూడా అధికారములేదు.

మన రైల్వే, బస్సు, విమానాలు మూడింటియొక్క వర్తమానసంవత్సర ఆయవ్యయముల అంచనాను ప్రభుత్వము ప్రకటించియున్నది. దానినుండి ఈ విశేషాలు తెలియవచ్చుచున్నవి. ౧౯౪౩లో [illegible] లక్షల ఆదాయపు అంచనా వేయబడెను. ఈయేడు [illegible] లక్షల ఆదాయంవచ్చునని అంచనా వేసినారు. అయితే ఖర్చులకు కొదువలేదు. గతసంవత్సరము [illegible] లక్షలు ఖర్చయ్యెను. ఈయేడు [illegible] లక్షల అంచనావేసినారు. ఖర్చుబుపోగా ఈయేడు నికరాదాయము ౨ కోట్లరూపాయీలు అని తేల్చినారు. రైల్వేలో ఆదాయమింకను ఎక్కువ వచ్చుటకును ఖర్చులు చాలాతగ్గుటకును అవకాశమున్నది. ఎందరో టికెట్టులేకుండా ప్రయాణముచేతురు. ఎందరికో ప్యాసులు దొరకుచుండును. రైల్వే ఉద్యోగులకు ప్యాసులున్నా ప్యాసులులేకుండా ప్రయాణాలున్నా జరుగుచుండును. అవి తగ్గింపదగినవే. ప్రయాణీకులు—చాలామంది కట్టెలు, చాకిరేవు మూటలంతటి బట్టలమూటలు పెట్టెలు, భోజనపుపెట్టెలు, పెద్ద పెద్ద పరుపులు, బుట్టలు నానావిధములైన సామానులు వెంటతీసుకొని పోవుచుందురు. రైలుడబ్బా అంతావారిదేనేమో అన్నట్టుచేయుదురు. బెంచీలక్రింద కాళ్లుపెట్టుకొనుదారులలోసామానులుపెట్టుదురు పైభాగములలో అంతటను వారిసామానునిండియుండును. వాటిని సాధారణముగా విచారించి నిరోధించువారేయుండరు. రైల్వేయుద్యోగులను "ఖుషామదు" చేయుట దేశమంతటను పరిపాటిఅయిపోయినది. జీతాలు చాలామందికి ఎక్కువగానుండును. అనవసరముగు ఉద్యోగులు కొన్ని స్టేషనులలో ఉందురు. ఇట్టివెన్నియో వ్యయాలు తగ్గించవచ్చును. ప్రయాణీకులకు ముఖ్యముగా మూడవతరగతివారికి సౌకర్యాలు కూర్చవలెను. టిక్కెట్టుతీసుకొను ప్రతిస్టేషనులో (క్యూ) పద్ధతిని ఏర్పాటు చేయవలెను. ఈ క్యూపద్ధతి యెంతవరకు ఏర్పడదో అంతవరకు ప్రయాణికులకు సౌకర్యములు, న్యాయము, భద్రత సమకూరవు. ఈ క్యూ పద్ధతికి హైదరాబాదు ఇండియా యంతటికిన్ని మార్గదర్శకము కావచ్చును.

మనరైల్వేనుండి చాలా మంచి ఆదాయం కలుగుచున్నందులకు ప్రభుత్వమునకు ధన్యవాదము లర్పించుచున్నాము. కాని సౌకర్యాలు ఎక్కువ కావలెనని కోరుతున్నాము. మనరాష్ట్రములో ఇంజనులు సిద్ధముకావు. మనరాష్ట్రములో ప్రయాణీకుల డబ్బాలుఎక్కువగా సిద్ధముకావలెను. డబ్బాలుకూడా నవీనపద్ధతులపై నుండవలెను. రాత్రి ప్రయాణముచేయువారికి కాస్త ఒరిగి తూగుటకు అనుకూలముండవలెను. ప్రయాణీకులు ఒకప్రక్కనుండి ఒకప్రక్కకు పోవుటకు ఏర్పాటుండవలెను. కొత్తలైనుల నిర్మాణము కావలెను. ఇప్పుడుండు లైనంతా రెండంతల లైను మనకవసరము. మెదకు, ఆత్రాఫ బల్దా, కరీంనగరు, నల్లగొండ మున్నగు జిల్లాలలో రైల్వేలైను విరివిగా ఏర్పాటుకావలెను. రోడ్లు ఎక్కువ కావలెను. అయితే ఇవన్నియు ఎప్పుడెట్లగునో?

స్థానిక వార్తలు

కాచిగూడెం ఆర్యసమాజము సత్సంగము

ఈ మహాకేవరు ౫ తేది సోమవారము రాత్రి ౯ గంటలకు హైదరాబాదు (దక్కన్) నగరంలో కాచిగూడెం ఆర్యసమాజ భవనమందు పండిత కృష్ణస్వామి నాయుడు గారి ఉపదేశము హైదరాబాదు [illegible] ప్రచారక మండలివారి భజన జరుగగలదు. పై సమాజ మంత్రి బొజ్జం ఆదినారాయణగారు తెలుపుచున్నారు.

...

ని. రా. ఆంధ్ర మహాసభ కార్యకారిణీసభ సమావేశము

హైదరాబాదు(దక్కన్), అమర్దాదు ౨౧

నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ కార్యకారిణి సభ సమావేశము శ్రీయుత కొండా వెంకట రంగారెడ్డిగారి అధ్యక్షతన ౨౦,౨౧ అమర్దాదు తేదులలో జరిగెను. దానిలో దిగువ తీర్మానములు అంగీకరింపబడినవి.

వరంగల్లుజిల్లా వాస్తవ్యులగు, ఆంధ్రోద్యమ కార్యకర్తలు శ్రీ [illegible]గారి అకాలమరణమునకు ఈసభవారు తమ విచారమును తెలిపిరి.

[illegible] విషయమున మహారాష్ట్ర కర్ణాటక మహాసభలవారు పంపిన [illegible] తీర్మానములు చదువబడెను. [illegible] ఉపసంఘమువారిలో జరిగిన చర్చలను కార్యకారిణీసభ్యులగు శ్రీ ఉపాధ్యాయులవారు తెలిపిరి. సంగతులన్నియు వినినపిదప ఈ క్రింది విధముగా తీర్మానింపబడినది.

(౧౨)వ అమర్దాదునాడు [illegible] గురించి ఆలోచించుటకు నియమింపబడిన ఉపసంఘముల్లో కర్ణాటక, మహారాష్ట్రమహాసభల ఉపసంఘములతో [illegible] దశమాంధ్రమహాసభ (౧౨)వ తీర్మానములోని [illegible] (౧౨)వ అమర్దాదునాటి కార్యకారిణీసభ తీర్మానముయొక్క భావమునకును భిన్నముగా [illegible] ప్రభుత్వమువారికి సూచనలు పంపుటకు కోరబడుచున్నారు.

పై ఉపసంఘమువారు అవసరమనుకొన్న పక్షమున కార్యకారిణీసభాసభ్యులలో ఇంకెవ్వరినైనా చేర్చుకొనవచ్చును.

శ్రీ రావి నారాయణరెడ్డిగారి తెలుపు [illegible] ప్రయాణపు ఖర్చుల విషయమున శ్రీ అధ్యక్షులవారు స్థానికసంఘ తీర్మానము [illegible] నకు చేసిన అన్యాయము సరియైనది కాదని ఈ కమిటీవారు అభిప్రాయపడుచున్నారు.

ఆంధ్రప్రాంతీయ హిందూమహాసభలో ఆంధ్ర మహాసభల కమిటీలసభ్యులకొందరు చేరినారని స్థానిక పత్రికలలో వచ్చినవార్తలు ఈకమిటీవారికి తెలియవచ్చెను. హైదరాబాదు కమిటీవారికి ఈ విషయమును దృష్టికి తెచ్చుచు, [illegible] రామయ్యజోషిగారికి వ్రాసిన సమాధానములను తెప్పించుకొని ఈ కార్యాలయమునకు పంపుటకు కోరనైనది. పిదపసమాధానము వచ్చినపిదప [illegible] కార్యదర్శిగారు తెలిపిన తేదీపై ఆలోచించి ఈవిషయము పూర్తిగా [illegible] పరిష్కరింపబడును.

[illegible] స్థానిక కమిటీల రెక్కలు, [illegible] ఒక [illegible] నియమాకముచేయుట అవసరమని ఈ సభవారు అభిప్రాయపడుచు [illegible] ఏర్పాటుచేయుటకు శ్రీఅధ్యక్షులవారికి అధికారమియ్యబడినది.

ప్రభుత్వవ్యయములను తగ్గింపు విషయమును గురించి వ్యయముతగ్గింపుకు [illegible] తెలుపబడెను. మహారాష్ట్ర కర్ణాటక మహాసభల సంఘమువారి సూచనలతోపాటు ఆలోచించి ఈ క్రిందివిధముగా తీర్మానించబడెను.

[illegible] విషయమునుగురించినను నిర్ణయము తగుకాలంలో కార్యకారిణిసభలో ప్రవేశపెట్టుటకు [illegible] ఉపసంఘము [illegible] కమిటీవారు నియమించుచున్నారు.

౧ శ్రీయుత రావి నారాయణరెడ్డిగారు ౨ [illegible] నరసింగరావుగారు, ౩ [illegible] రావుగారు.

యుద్ధానంతరమేమి [illegible] తెలుసా? ప్రభుత్వమువారి దివ్యచిత్రాని కొకటి [illegible] అమ్ముడైనవారియిష్టము. మనవి [illegible] చూపిరి. పిమ్మట "మిలిత్తంబు [illegible] రాజోత్తమా!"

విజ్ఞానవర్ధని

● **వైశ్యులు**

బౌధాయనముని కాలమునాటికే వైశ్యుల సాంఘికస్థితి తగ్గియుండినట్లు కానవచ్చుచున్నది. బౌధాయన ధర్మసూత్రములలో (౧-౧౧,౪) వైశ్యులను శూద్రులు ఇంచుమించు సమానులేనని అభిప్రాయపడబడినది. ఎందుకనగా అప్పటికే వైశ్యశూద్రులలో పరస్పరవివాహములు జరుగుచుండెననియు, ఉభయ కులాలు సమానవృత్తుల నవలంబించియుండెననియు వ్రాసిరి. అల్బెరూనీ తన ఇండియా చరిత్రలో తనకాలమందు వైశ్యశూద్రులు వేదముల పఠించనట్లుయున వారినాలుకలను కోసివేయుచుండిరని వ్రాసెను.

(అల్టేకర్ - రాష్ట్రకూటాస్ పు. 33౨)

● **ఆయుర్వేదము**

విజయనగర సామ్రాజ్య పతనమువరకు అరబ్బులు, పారసీకులు ఎల్లప్పుడును హిందూస్థానము నకువచ్చి ఆయుర్వేదమును అభ్యసించుచుండిరి. అరబ్బుయాత్రికులు హిందూస్థానములో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేదవైద్యశాలలలో కొంతకాలము విద్య నభ్యసింపదని తమవిద్య పూర్తికాదని భావించుచుండిరని ఫ్లాజెల్ అను యూరోపు చరిత్రకారుడు వ్రాసెను. సులేమాన్ అను అరబు వ్యాపారి విజయనగరమును దర్శించినప్పుడు అచ్చట విరివిగా వైద్యాలయము లుండెననియు, వాటిలో అరబులు వచ్చి చదువుకొనుచుండిరనియు వ్రాసెను.

● **ద్రావిడులు**

తమిళులను ఇతరభాషావర్గాలవారు పసందుచేసినట్లు కానరాదు. వారినిగూర్చిన ఆనేక సామెతలు కలవు. సంస్కృత శ్లోకబద్ధముగా ఎవ్వరో ఇట్లు వ్రాసిపెట్టిపోయినారు.

ద్రావిడానాం హి లోకానాం [illegible] సాధవ

[illegible] భిత్తి [illegible] ఏవచ.

భగత్‌సింగ్ హంతకుని శిక్ష హెచ్చింపు

పోలీసుల మురాఫా ఫలితము

హైదరాబాదు(దక్కన్), [illegible]

హైదరాబాదు హైకోర్టు న్యాయమూర్తులగు [illegible] గారలసన్నిధిలో పోలీసువారు [illegible] ఆబాదులోని అరబ్బుడగు భగతుసింగును చంపెనను నేరమునకై హైదరాబాదు హైకోర్టున్యాయమూర్తి శ్రీపతిరావు పాల్నిట్కరుగారిచే విధింపబడిన యావజ్జీవప్రవాసశిక్షను హెచ్చింపచేయుటకై చేసినమురాఫాలో శిక్ష మరణదండనగా మార్చబడినది.

(స్వా.వి.) ౩౧ అమర్దాదు ౧౩౫౨ ఫ

హైదరాబాదు దక్కను నగరం రాంకోటిలో మహాకాళి దేవాలయము గలదు. అది కరువుకాలమున కట్టించినది. ఆ మహాకాళాలయమునకు కలిసి ఇప్పుడు ఆ దేవాలయము ప్రక్కనుండి కాచిగూడ స్టేషను కొత్త రహదారి ఏర్పడుచున్నది. దానివలనదేవాలయము కూలునను. అక్కడి జనము దీనికి హెచ్చినది. దాని ఆ మహల్లాలో పలువురు శ్రీ [illegible] శివనాగయ్యగారు ఇప్పుడు తన వశంలో పెట్టుకొని అందులో కట్టెల కంపెనును పెట్టుకొనియున్నారని, దానికి వ్యతిరేకముగా కట్టెలు [illegible] పెట్టుకొని మహల్లావారిసౌకర్యార్థము దేవాలయమును అందరికిని ఉపయోగార్థము ఉంచవలెనని సాధించుచున్నట్లుగా తెలియవచ్చినది.

...

ఆంధ్రసేవక మహాసభ కార్యకారిణీసభలనుండి ఒక కేంద్రసంస్థను ఏర్పాటుచేసి అన్నిసభలలో ఏకముఖముగా పనిచేయవలెనన్న ఆలోచనలు గతవారము శ్రీ. రామాచారిగారి బంగళాలో జరిగెను. చర్చలు జరిగినవి, తుదినిర్ణయముకాలేదు. మరొకమారు నాయకులు సమావేశమగుచున్నారు.

...

౨౦-౬-౧౯౪౩ తేది [illegible] బజారు [illegible] సేవాసంఘ అధ్యక్షులగు [illegible] గారి [illegible] గారి పుత్రికయగు [illegible] రాజంపేట [illegible] గారి పుత్రుడు [illegible] గారు కన్యాదానము చేసిరి. [illegible] వధూవరులను బంధువులు విశ్వేసి విందారగించిరి.

...

హైదరాబాదునగర ఆంధ్రమహాసభకు ప్రచారకుని అవసరము.

ఆంధ్రమహాసభ హైదరాబాదు నగరసంఘమునకు సంవత్సరము ప్రచారకులుగా పనిచేయుటకు మరియు కొంతకాలము పనిచేయుటకు తెలుగులో పనిచేయగల మనుష్యులు కావలెను. జిల్లాసంఘకార్యాలయము మహబూబాగు శ్రీనివాసరెడ్డిగారి గృహమునకు తమదరఖాస్తులు పంపుకొనవలెను. [illegible]

[illegible] నరసింహారావు.

హైదరాబాదు రేడియో తెలుగు కార్యక్రమం

మంగళవారము- ౧౩ జులై సాయం హైదరాబాదు రేడియోలోవరుసగా ౫ గంటలనుండి ౫ ౩౦ గంటల వరకు (౧) యుద్ధవార్తలు, (౨) [illegible] సంగీతం, (౩) "[illegible]" అను ఉపన్యాసం, శ్రీ [illegible] మాణిక్యరావుగారిచే జరుగును.

[illegible] నెయ్యి

సికింద్రాబాదులోని [illegible] నెయ్యివిషయమై [illegible] పది [illegible] సంగం నెయ్యివిషయమై కాదిపెట్టియుండలేదు. అందుకు సాయంకాలములో [illegible] కొన్నట్లు [illegible]. కానిఇట్టి [illegible] పోయినది. [illegible] చూచినాము. [illegible] నెయ్యి [illegible] వారు నెయ్యి [illegible] సంఘము (Ghee consumers Association) నొకదానిని స్థాపించి [illegible] సలహాయిచ్చినాము. అదేప్రకారం ౨౫ ఏప్రియల్‌నాడు సికింద్రాబాదులో [illegible] సంఘము స్థాపించినారు. నెయ్యి [illegible] నెయ్యి [illegible] అమ్మకపు [illegible] సోదరులెల్లరు [illegible] కల్తీ కలిసినెయ్యి అమ్మబడుచున్నదని తెలిసిన వెంటనే సంఘకార్యదర్శులకు తెలిపినచో తగు [illegible] అధికారవర్గముచేత తెలియపరచి యీ దుర్మార్గమును తొలగింప ప్రయత్నించుచుండెదము.

బంధకవి వెంకటనారాయణ

ఎనుపూరి మాణిక్యరావు.

...

హైదరాబాదు నగరములో [illegible] [illegible] తక్కువధరలకు [illegible] అమ్ముకొనుచున్నారనియు పోలీసులు విచారించుచున్నారనియు తెలియవచ్చుచున్నది.

...

'మహారాజ్' అను [illegible] హైదరాబాదు నగరములో ప్రదర్శింపరాదని నిజాం ప్రభుత్వము వారు నిషేధించినారు.

మెదకుజిల్లా ద్వితీయ ఆంధ్రమహాసభ

[illegible] లో [illegible] శ్రీ [illegible] [illegible] ప్రభుత్వమువారు, [illegible] [illegible] పైకేములలో [illegible] [illegible] ఆంధ్రోద్యమాభిమానులు, సమావేశమున పాల్గొన ప్రార్థన.

వెంకటరామేశ్వరజోషి,
కార్యదర్శి

ఖమ్మంలో బీదప్రజల ఆహార సమస్యా పరిష్కారము

ప్రభుత్వాధికారులు ప్రజలనాయకులు గమనించదగ్గిన కొన్ని విషయాలు.

నేడు మిక్కుటముగా ప్రజలను బాధిస్తున్న సమస్య, దీని పరిష్కారనిమిత్తమై ప్రభుత్వము, ప్రజలు, ప్రజానాయకులు ఆయా స్థలములయందలి నివారణోపాయములు చేస్తున్నారు. ఇదే పద్ధతిపైన ఖమ్మంపురమున వరుసగా ఒకటి రెండు మూడు చౌకధాన్యముల కొట్లు సర్కారువారిచే పెట్టించబడినవి. అన్ని దుకాణములయందు ధాన్యమును చౌకగా అమ్మించుటవలన కలుగుచున్నమును వర్తకులు అమ్మకసరకు బ. ౧కి ౦-౧ లా. వసూలు చేసి ప్రూఫ్సవలయునను నిర్ణయముప్రకారము జరుపబడుచున్నది.

దుకాణములు పెట్టబడిన స్థలనిర్ణయము సరిగా జరుగలేదు. తండోపతండములుగ సూచివచ్చు ప్రజాసముదాయము నాఘటకు సరియగు సదుపాయము లేదు. ప్రజలు ఒకరిపై ఒకరుపడి నానా అవస్థల పాలగుచున్నారు. చిన్నపిల్లలు నలుగుచున్నారు. [illegible] పోగొట్టుకొనుచున్నారు. సర్కారువారు దుకాణములు పెట్టించిరికాని తగు నిగరాని ఈదుకాణములపై వుంచుటలేదు. ఉదాహరణకు ఖమ్మంమునందు దుకాణములవద్ద ఆంధ్రమహాసభ తరఫున ఒక్కొక్క వాలంటీరులు పెట్టబడినారు. దీనిలో నెం. 2 గల దుకాణము ముందు కొంత ఆవరణ మరియు [illegible] వున్నది. కలువున్న ప్రజలునిలిచి ఒకరివెంట ఒకరు పోవలయునని ప్రోత్సహింపబడుచున్నారు. ఈ విధముగా ముందువారికి ముందు, వెనుకవారికి వెనుక లభించి, దుకాణము జయప్రదముగా సాగుచున్నది. ఒక [illegible], ఒక [illegible], ఒక సౌకర్యము ఏర్పడినది కాని నెం. 3 గల దుకాణము ముందు సరియగు వాలంటీరు నిలుపబడినారు. కాని దుకాణము ముందు ఆవరణలేదు. ప్రజలకు నిలుచు స్థానము లేక, ఒక మొత్తమేను. ఇక్కడ ఒక పద్ధతి స్థాపించుటకు [illegible] వాలంటీర్లు [illegible] ఒకరుచేయు మంచి పని [illegible] ఈ సమయములో ప్రజలలో వేరుపడేలు [illegible] వని సౌకర్యము లేకపోవుటచే ఎక్కువమంది వాలంటీర్లను నిలుపటం సాధ్యంగాదు. సర్కారువారు [illegible] వారి ఇలాటి ఏర్పాటు చేసినచో దాని యొక్క సార్థకత ఉండును.

ఇంకొక చిన్నవిషయము ధాన్యములు మొదలున్నరీతిగా ఉండుటలేదు. [illegible] రాళ్లు మిక్కుటము. బియ్యం మొదటిసట్టుని చిట్టుసయితము తీసుకొని యివ్వబడుచున్నవి. దీని వలన ధాన్యం కూడ [illegible] ఎంతో తరుగువుంటుంది. ఇదిగాక మేనెలయందు జొన్నలు [illegible] శేర్లు, బియ్యం [illegible] శేర్లు యివ్వబడుచుండెను. ఆషాఢమునెలయందు ఇవి తగ్గించి, జొన్నలు [illegible] శేర్లు, బియ్యం [illegible] శేర్లు మాత్రమే యివ్వబడుచున్నవి. మొదటయిచ్చిన రీతిగా యివ్వబడినగాని నేటిపరిస్థితియందు బీదలు జీవించజాలరు.

ప్రభుత్వమువారు మున్ముందు దుకాణములు నిలిపివేయుదురని ప్రజలు చాలభయపడుచున్నారు. ఇట్టిభయము ఎందువలన కలుగుచున్నది తెలియుటలేదు. అట్టిపరిస్థితియే కలిగిన ఖమ్మం ప్రజాసామాన్యంలో భయంకరమైన ఆకలిమంటలు తాండవించును. ప్రభుత్వమువారు తినుబండారములను దాచువారిపై సరియయిన ఒత్తిడి తెగల్గుటతో ఈపక్షమును ప్రభుత్వమువారు [illegible] [illegible].

[illegible] ప్రజల [illegible] చిట్టిలు తిరిగియిచ్చుటలో [illegible] ఉద్యోగులవద్ద చిక్కులు [illegible]. [illegible] చిట్టీలు [illegible] పోవుచున్నవి వీటిపై [illegible] యుద్యోగులు [illegible] కావలసి వచ్చినది. [illegible] పండల [illegible] చిట్టీలు తీసుకొనుటకు వచ్చును. ప్రభుత్వపు ఉద్యోగులు ప్రజాపాలంటీర్ల ద్వారా ఈ జనములు [illegible] చిట్టీలు [illegible] ఇచ్చుచో [illegible] ప్రజలకు అసౌకర్యము తొలగును. [illegible], [illegible] పట్టలు చిట్టీలను ఒకేసారి తీసుకొనుటవలన [illegible] పోయి [illegible] కొంత [illegible].

[illegible] ప్రజల [illegible] సహకరింపవలెను. [illegible] (౧) [illegible] (౨) [illegible] (౩) [illegible] ప్రజలు [illegible] సరియైన ప్రజాసేవకులనుగుని ప్రజాసంఘము [illegible] [illegible]

ని. రా. ఆంధ్రమహాసభ

ఓరుగల్లు జిల్లాకమిటీ సమావేశము.

౯ సరియు ౧౦ మహారేవరు [illegible] తేదులలో ఇల్లెందు తాలూకా కారేపల్లి స్టేషనులో శ్రీయుత నేనుగూరి రాఘవరావుగారి గృహమున ఉదయము ౧౦ గంటలకు జిల్లాకమిటీ సమావేశము జరుగనున్నది.

బ్రాహ్మణపల్లి గ్రామసంఘస్థాపన.

[illegible] రోజున బ్రాహ్మణపల్లి గ్రామ ప్రాథమిక సభ్యులను సమావేశపరచి ఈక్రింది గ్రామసంఘము ఏర్పరచనైనది.

అధ్యక్షులు శ్రీ మార్కెట్టి [illegible] గారు.

కార్యదర్శి శ్రీ నన్నరామయ్య గారు.

ఎదులాబాద్ గ్రామ సంఘస్థాపన.

[illegible] రోజు ఎదులాబాదు గ్రామ ప్రాథమిక సభ్యుల సమావేశమున ఈక్రింది గ్రామసంఘము స్థాపించనైనది.

అధ్యక్షులు యస్. వి. రావు,

కార్యదర్శి చిట్టె మల్లయ్యగారు.

ఏసుగని నారాయణ,

కార్యదర్శి, పత్రికాలువా సంఘము.

కాలాన్ని దానికి వినయోగించికొంత కార్యక్రమాన్ని నడిపించే స్థాయికిరాలేదేమో. ఒక్క రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతకాలంలో "వారము" అని ఏర్పరిచి ఒకవిధంగా దేశంమొత్తంలో ఒక తీవ్ర ఉద్యమాన్ని కలిగించుటను అవకాశాలు కలిగించబడినవి.

కాని ఉద్యమవిషయంలో జిల్లాసంఘము ఏమి చేయలేదు. బహుశా ఎన్నికలలో మాత్రమువే నుంచి [illegible] మేలుకాలేదా, ఏం జిల్లాసంఘం? ఈరాటీల [illegible] రైతుల బాధలు ప్రభుత్వము వారి దృష్టికితెచ్చి వాటినివారించ సరియయిన ప్రజాశక్తి తెచ్చే బాధ్యత జిల్లాసంఘమునందు లేదా? ఎన్నికల సమస్యను మరల సంవత్సరమూ వరకునిలిపి [illegible] వినవుంగా నేడు జిల్లాసంఘా న్ని ప్రార్థి చుచున్నాను. ఫాసిస్టువనుకూలురగు విధ్వంసకులకు తప్ప పెద్దవిరాం వారుమంచి, చిన్న కొలుదారుమట్టుమన్న పెద్దపెట్టుబడివారుమంచి, చిన్నకూలివరకును ఏకముఖమున ప్రయత్నించిన కాని నేటిసమస్యలు పరిష్కరింపబడవలవనియు దేశరక్షణకు ఇదియే సరియయిన మార్గమనియు ఎల్లవారును తెలిసికొందురుగాక.

స. రామనాథం, బి.ఏ.

ఆనిల్లు

౧౩౫౨ ఫ. మహారేవరు నెలకు చక్కెర దరఖాస్తులు

మ. రా. రా. శ్రీ. గోలకొండ పత్రికా సంపాదకులగారి సన్నిధికి:—

అయ్యా,

పోయినసెల (అమర్దాదు)లో ఏ- ఆర్- పి- శాఖాధికారులు పత్రికలలో వేయించిన ఒక ప్రకటనలో ఆనెలకు చక్కెరకొఱకు దరఖాస్తులను పెట్టుకొనినవారలకు కూపనుల నివ్వు తారీఖులను తెలియజేయుచు, ఆకూపనులతోకూడమూడునెలల వరకు ప్రతినెల-చూపించి, వేరుగా దరఖాస్తులను పెట్టుకొనవలసిన అవసరముతేకుండ. కూపనులను లభింపజేయు. శేషకాకాస్తులుకూడ ఇవ్వబడునని తెలిపియుండిరి. ఆప్రకటనలో అమర్దాదునెల చక్కెరకొఱకు, దరఖాస్తులను పంపుకొనియుండని వారంగతిని నిర్ణయించకపోయిరి. ఇప్పుడు మొన్న అమర్దాదునెలఆఖరున ముందు తొంబరుమహారేవరు నెలకై చక్కెరకొఱకు దరఖాస్తులను తీసికొని ఏ.ఆర్.పి. వార్డులవద్దకుపోగా, వారలు పత్రికలలో దరఖాస్తులనుతీసికొనుటేమిలి ఇదివరకు ప్రకటించబడునంతవరకు దరఖాస్తులను అంగీకరించుటలేదని తెలిపినారట, నీరక్షణం [illegible] మహారేవరు నెలలో చక్కెర మంజూరైనను లేదన్లైనా?

కూపనులతోకూడ శేషసుకార్డు లొసగబడు ననియు, [illegible] ఆరేషనుకార్డులను చూపిన వారలకే కూపనులీయబడునని, అమర్దాదు నెలలో కూపనులిచ్చునప్పుడుకాక. తీరునెలలో కూపనులిచ్చునపుడు ఒకనెల వ్యవధి యుండునట్లు హెచ్చరికచేసి ఈ క్రొత్తపద్ధతిని అధికారులు అవలంబించినచో, బాగుండేది. అట్లుకాక, హఠాత్తుగా, అవ్యవధికముగా ఈ హెచ్చరికను చేసి, అనేకులకు మందులవంటి అత్యవసరములైనను చక్కెర దొరకకుండ సంకటమును కలిగించుట సముచితముకాదు- ఇందుకు సంబంధించిన అధికారులు దృష్టిని ఈ లేఖ ఆకర్షించుననియు, వారలు పునరాలోచించి న్యాయమును చేసెదరనియు ఆశతో ఈలేఖను కను పత్రికలో ప్రకటనార్థము యిచ్చుచున్నాను.

చిత్తగించగలరు

వెంకటరమణ శర్మ.

మహబూబునగరంజిల్లా ని. రా. ఆంధ్ర మహాసభ సంఘము

కార్యకారిణీ సంఘ సమావేశంలో బీదల ఆహార సమస్య చర్చ

మహబూబునగరం, అమర్దాదు ౩౦.

మహబూబునగరంజిల్లా కార్యకారిణీసభా సమావేశము ౨౭ అమర్దాదునాడు శ్రీయుత యం. రామచంద్రరావుగారి అధ్యక్షతన జరిగెను. దానిలో వివిధ తాలూకాల సభ్యులు పాల్గొనిరి. దానిలో దిగువ తీర్మానములు అంగీకరింపబడెను.

౧. ఆంధ్రమహాసభ కార్యకర్తయగు శ్రీయుత మద్దిమానికొండగారి అకాలమరణమునకు ఈసభవారు తమహృదయపూర్వకమైన సానుభూతి తెలుపుచు వారికుటుంబమువారికి తమసానుభూతిని తెలుపుచున్నారు.

౨. అధికలాభాల షప్పు విషయమున ప్రభుత్వమువారు గావించిన ప్రకటన శాసన సందర్భమున కార్యకారిణీసభచేసిన (౨౭)వ అమర్దాదు తేది తీర్మానమును ఈసభవారు బలపరచుచున్నారు. [illegible]

[illegible]

౧. జిల్లాకేంద్రమున ఒక ఆహార మిటీని నియమించవలెను. ఇందులో ప్రజాభిప్రాయమున్న పని చేయుచున్న ప్రజా సంస్థల కార్యకర్తలు కొనవలెను.

౨. ప్రాకృత కాలములో [illegible] బీదలకు సరిపడిగా మకాములనుండి వస్త్రము దొరకునట్లును, ఆహారపదార్థములను జిల్లాలోని గ్రామాలనుండికాని, జిల్లా వెలుపలనుండికాని చౌకధరలకు ధాన్యమును తెప్పించుటలోను ఈ ఆహార కమిటీ సహాయము పొందవలయును.

౩. ఆహారపదార్థములు, సాహుకార్లు, షావుకారులు, దాచుకొనకుండా విక్రయించుటకు ఆహారపదార్థముల అధికోత్పత్తికిని ప్రజలకు, సంస్థల పరముకై ప్రజావిశ్వాసమును పొందుచు ఈ కమిటీవారికి వల్ల ప్రచారప్రబోధమునకు నిర్విఘ్నముగా అవకాశము కలిగించవలెను.

౪. ౧౩౫౨ ఫ. హెచ్. యస్. యల్. సి. పరీక్షల్లో ఉత్తీర్ణులైనవారి [illegible] మాలు [౧౩౫౩, ౧౩౫౪] మాత్రమే పరీక్షలందు ప్రకటించిన ప్రకటనలో ఈపరీక్షలో మొదటితరగతి, రెండవతరగతిలో ఉత్తీర్ణులైనను వీరు కాలేజివిద్యకు అర్హులుకారని తెలుపబడినది. కావున హైదరాబాదువిద్యార్థులవిషయమున వ్యక్తపరచబడిన కఠిన విధానమునకు ప్రభుత్వమువారు అవలంభించుచున్న విద్యావిధానమును కమిటీవారు తమఅసమ్మతిని అసంతృప్తిని తెలుపుచు హెచ్. యస్. యల్. సి. విద్యార్థులవిషయమున [illegible]

[illegible]

ఈ కాలామున్యమైనంతవరకు ప్రస్తుతముపత్రికా ప్రకటనవలన యోగ్యమైనదికాదని ఈ కమిటీవారు నిశ్చయించుచున్నారు.

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్దిఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు నగరములోని వైద్యమహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు అందిచ్చుచుండిరి. కానియిప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన ఆయినప్పటినుండి [illegible] గల ఔషధములు, భస్మములు, ద్రావకములు, షర్బతులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

మేనేజరు:—

వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్

సాహాకారు: ఉస్మానీ, అరుణకీసుమెదు దరుగా హైదరాబాదు-దక్కన్.

khan&sons

స్త్రీల ఆరోగ్యము, సౌభాగ్యము కొరకు ప్రపంచంలో [illegible] కాన్కక హెర్బల్ స్త్రీల ఆరోగ్యముకొరకు మంచిది. స్త్రీల [illegible] బహిష్టు ఆగిపోవుట [illegible] క్రమముతేని పడుటను, నీరడు పోవుటను దీనిని వాడిన మరల [illegible] చేసెదరు. [illegible] నదనమగును. మనాయాసమైన [illegible] ఔషధముల్లో [illegible] ఇదిచాలా [illegible] నివేయుచాని మరియు నిరమాతర [illegible]

దొరుకు స్థలము:—

సయ్యద్ అబ్దుల్ రజాక్ అండ్ కం.,

హైదరాబాదు (దక్కన్)

మరియు ఇతర కెమిస్టుల వద్దను దొరకును లేక ఇంపీరియల్ పోస్టుబాక్సు నెం. ౧౨౨., హైదరాబాదువారితో విచారించండి.

దగ్గును పూర్తిగా నయముచేసి కొనుటకు

జాండువారి

కాంఫోకోడ-వాసక

1 అపాయముగు ఔషధములు ఉపయోగించక [illegible] గుణముగా కల్పదడవలో దగ్గును నివారించును.

2 అప్పుడేవైన, మరియు దీర్ఘకాలమునుండి ఉన్నదగ్గుకూడ పూర్తిగా నయముకాగలదు.

3. మరియు ఇతర ఊపిరితిత్తుల జబ్బులకుని అమోఘముగా పని చేయును. ఈరోజేవాడండి.

జాండుఫార్మాస్యుటికల్స్, లిమిటెడ్ బొంబాయి.

నైజాంరాష్ట్రపు ఏజంట్లు

డి. జె. పారిఖ్ అండుకో, సికిందరాబాదు

"ఫోటోలు ఫోటోసామానులు"

మిలిము కడుగబడును, ప్రింటుచేయబడును, మరియు పెద్దసైజులోకి కూడా చేయబడును.

మీరు మీకు ఫోటోలు అనేకవిధములైన పోజులలో ఒకరూపాయి లేకుమంచి ముచ్చటగా తీయుదురు.

ఇప్పటికివక్కటికనే కలదు.

"హంసగ్రావు స్టూడియో"

ఆబిడ్సుబిల్డింగు హైదరాబాదు-దక్కన్

దయచేసి జాగిత

పేరు, మంచి పనితనమునుబట్టి అనుకరించుట కలుగగలదు.

ఇంకా ఫాటోకాత్రో

రాబోవుసంతతిని సంతోషకరమైనదిగను ఆరోగ్యకరమైనదిగను తయారుచేయుడు

శిశువుల [illegible] మృదువైన [illegible] సరచును. మరియు వారిని అన్నివిధముల [illegible] కాపాడును పండ్లు వచ్చునప్పుడు కలుగు జబ్బులకు చాలా ప్రయోజనకరమైనదని [illegible] బడినది.

అన్నిచోట్లను దొరకును

తయారుచేయువారు.—

హైదరాబాదు కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

Khan and sons | హైదరాబాదు - దక్కన్

యునానీ ధాతుపుష్టి [illegible]

[illegible]

[illegible]

[illegible]

సంయోగశక్తిని కలిగించును. [illegible]

[illegible] ఫార్మసీ, [illegible]

ఇంద్రజాలము మహేంద్రజాలము. [illegible] (గ్రంథము), మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, గారడి, హస్తలాఘవము, పేకతమాషాలు, మనుష్యుని మాయంచేయుట మారిపిట్టె పుట్టించుట, జీవసమాధి, [illegible] తలమార్చుటలు, గాలిలో మనుష్యుని నిల్పుట, మొదలగు వినోదవిద్యలన్నియు [illegible] చేయగలరు. వెల రూ. 4. Fortune Fruit Special Taliman Rs.10

చమత్కార గణితం [illegible] [illegible] మనోగణితములు, [illegible] యుక్తి [illegible] తమాషాలు గలవు. [illegible] వెల రూ. 1, [illegible] పంపిన [illegible] పంపినవారికి పోస్టుఖర్చులు [illegible] పంపెదము. [illegible] ఒంగోలు [illegible]

పేజీలు ౮౩౦ **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

[illegible] ఆంధ్ర తెరుగని మహాభక్తుల చరిత్రము తెన్గు [illegible] యింగన్నవి. కావుననే యిది సంపూర్ణభక్తవిజయము. [illegible] అనేకభాష తెరుగని వారున్ను [illegible] మహాభక్తుల [illegible] భక్తియొక్క [illegible] తెలిసికొనగలరు. [illegible] రూ. 6/- [illegible] పుస్తకము [illegible]

క్రిష్ణానిహాల్ హెర్ ఆయిల్

[illegible]

ఈ తైలము ఉపయోగించిన మెదడునకు తృప్తి, కండ్లకు చలువ కలిగించి, నిద్రలేమి, వెంట్రుకలురాలుట, ఇంద్రలుప్తము [illegible] మొదలగు దుర్గుణములను పోగొట్టి వెంట్రుకలను [illegible] మెరుగుగా [illegible] ఈ తైలము ప్రత్యేక [illegible] పిల్లలు [illegible] కూడా [illegible] వెంట్రుకలు [illegible] ఈ తైలమును [illegible] వయసుమించిన వారు కూడ నవయువ్వనులవలె కనపించెదరు. వెల సీసా ౧కి రు. 1-8-0

క్రిష్ణా అండ్ బ్రదర్సు ఈసామియా-బజారు, హైదరాబాదు-దక్కన్.

దేశ స్వాతంత్ర్యానికి ఒప్పుకొన్ననే ముస్లింలీగుతో కాంగ్రెసు సమాధానము

మదరాసు, జులై ౧౧

ఇదివరకే కలకత్తా కాంగ్రెసు సమితి అధ్యక్షుడుగనుండిన యస్. సత్యమూర్తి గారు ఇటీవలనే జెయిలునుండి విడుదల చేయబడినారు. వారు భారతదేశములో నిరాజకీయ పరిస్థితిని గురించి అభిప్రాయమిచ్చుచు ఇట్లు చెప్పినారు:—

జిన్నాగారు ఇటీవలనే చెప్పినమాటవల్ల ఆయన కాంగ్రెసుతో రాజీకోరుట లేదని రూఢియైనది. ఇదిమనము గ్రహించి జిన్నాగారితో రాజీపడవలె ననుఅభిప్రాయమును వదలుకొనవలెను, హిందువులకును ముసల్మానులకును రాజీకుదరవలెనని మనము కోరియే యున్నాము. ముసల్మానుల సంస్థలన్నిటిలోను ముఖ్యమైన ముస్లింలీగుతో రాజీపడవలెనన్నది మనకిష్టమైనదే. కాని దేశస్వాతంత్ర్యమును వారు అంగీకరించినపుడే అదిసాధ్యపడును. భారతదేశపు ముసల్మానుల ప్రముఖ జిన్నాగారినాయకత్వము క్రిందనుండి లేక తమదేశమునకు స్వాతంత్ర్యమును కోరుదురో నిర్ణయించుకొనవలెను.

నిలువనివారలపై తుపాకి కాల్పు

పాట్నా, జులై ౧౦

బీహారుప్రభుత్వంవారు గావించిన ఒక ప్రకటనలో పోలీసుయొక్క సేనల విశేషాధికారవిస్తరణ గురించిన ఆర్డినెన్సును అనుసరించి కాపలా ఉన్నట్టిగాని, లేక చుట్టుకాయుట్టి చేసి యున్నట్టుగాని పోలీసులు ఎవరినిగాని నిలువుడనినపుడు నిలువకపోతే అట్టినిలువనివారలపై తుపాకులను ప్రేల్చవచ్చునని హెచ్చరిక చేయబడినది. సాధ్యమైతే తుపాకి ప్రేల్చుటకుముందు నిలువవలెనని రెండవసారి హెచ్చరిక చేయవలెనని అధికారుల ద్వారా ఆజ్ఞ అందించబడినది. ఆ ఆర్డినెన్సు ప్రకారము హెచ్చరికప్రకారము నిలువనందున ప్రకటనలో చెప్పబడినది. పోలీసులు చుట్టుకొనినపుడు గ్రామములోనికిపోయి ప్రతివానిని అడుగవలెనని ఆజ్ఞనిచ్చెను. ఆ సూచనను పాటింపవలెనని ప్రజాభయమువలన స్పష్టముచేయబడినని ప్రకటనలో తెలుపబడినది.

"సత్యార్థప్రకాశ" నిషేధము

క్రొత్తఢిల్లీ, జులై ౧౦

ఢిల్లీలో ఆర్యసామాజికులు నేటి సాయంకాలము దివాన్‌హాలులో ప్రొఫెసర్ సుధాకరగారి అధ్యక్షతన సమావేశమై ఆర్యసామాజికులకు ముఖ్యమైనమతగ్రంథమగు సత్యార్థప్రకాశమును నిషేధించుటకై సింధుప్రభుత్వంవారు తలపెట్టినచర్యను ఆక్షేపించి దానిని వారు వదలుకొనవలెననియు, ప్రభుత్వంవారు దానిని నిషేధించినచో, ఆ నిషేధమును తొలగించుటకై భారతదేశం నలుదిశలనుండియు ఆర్యసామాజికులు అనివేశమును తొలగింపచేయుటకై అంతిమచర్య జేయవలసివచ్చునని తీర్మానమును చేసిరి. [(అ-ప్రె.)]

జన్ను వెంకటరమణయ్య అండ్ సన్సు నోటీసు

మాసలహా వైద్యుడు ఈ క్రిందిస్థలములకు వచ్చుచున్నాడు కనుక "పిల్లల లివర్ మరియు స్త్రీల వ్యాధుల విషయ మైసలహాలను పొందవచ్చును.

సికిందరాబాదు: ౧౨, ౧౩, జులై ౪౩

డి. జె. పారిఖ్ అండ్ కో. జనరల్ మర్చెంట్—

హైదరాబాదు: ౧౪, ౧౫ జులై ౪౩

గోపాల్ అండ్ కో. కెమిస్టు అండ్ డ్రగ్గిస్ట్—

హనుమకొండ: ౧౬ జులై ౪౩

మెడికల్ స్టోర్సు.

వరంగల్: ౧౭, ౧౮, జులై ౪౩

ఎ. యస్. కేదారి లేక విజయపల్లి రంగయ్య—

ఖమ్మంమెట్టు: ౧౯ జులై ౪౩ బొమ్మిరెడ్డి రామకృష్ణయ్య అండ్ సన్సు, లేక కాపట్ బాలయ్య అండు సన్సు

సలహాసమయము.

పగలు ౯ నుండి ౧౨ వరకు

సాయంకాలము ౪ నుండి ౭ వరకు

బెంగాలు గవర్నరువల్ల హక్ మంత్రివర్గపు చిక్కులు

ఫజ్లుల్‌హక్ గారు తాను ప్రధానమంత్రి పదవి నుండి ఏ పరిస్థితులలో తొలగింపబడినది బెంగాలుశాసనసభ యగు అసెంబ్లీయొక్క జులై ౫ తేదినాటి సమావేశములో ఒక ప్రకటన చేసినారు. ఆప్రకటనలో వారు అనేకసందర్భములయందు, ముఖ్యముగా రాజకీయ ముఖ్యులైనవారి అరెస్టుల విషయములో, తనచేయి వ్యాబనీనసలహాను గవర్నరుత్రోసివేసినని వారు బయటపెట్టినారు. "భారతదేశము స్వతంత్ర్యదేశమై శాసనసభకు బాధ్యతవహించు ప్రజాప్రభుత్వముగా నిజమైనపొత్తు మెండుగా అయియుండినచో సర్ జాన్ హెర్బర్టు గారిని (గవర్నరు) ఇండియాలోని ముఖ్యరాష్ట్రములో గవర్నరుపనిచేయుటకంటె తక్కువబాధ్యతగలపనులయందు తమ తెలివినివిని యోగించుటకై ఇక్కడకంటె తక్కువ ప్రశాంతప్రదేశములకు ఇది వరకున్నదో పిలిపించబడి యుండెడివారు." అని హక్ గారు చెప్పిరి.

గవర్నరుగారినిగురించి యింకొక ఆక్షేపణ చేయుచు హక్ గారిట్లు చెప్పిరి, "సరిపెట్టిగాడిఖాన్ పై జర్నలిస్టులవేసినకేసులో మాకు చాలగొప్ప కష్టములుండెను. అనేకములైనవాటిపై విధించబడిన జుర్మానాలకును శిక్షలకును ఎంతో వ్యత్యాసముండెను. దాదాపుతప్పులుచేసిన ఆ పత్రికలు నిబంధనలను తప్పులనుజేసినవారలకంటె నిరపరాధులైతేనని తొక్కువగా బాధపడిరి. ఎప్పటివలెనే నా వ్యతిరేకాభిప్రాయములను లెక్కచేయలేదు. పోలీసు అభిప్రాయములకును, పెద్దనిమిత్తులైనఅధికారుల అభిప్రాయములకును మాత్రమే గవర్నరు విలువ కట్టుచుండెను."

గ్రామములో ౧౦౦ మంది దోపిడి దొంగలు

గయా, జులై ౧౦

సుమారునూరుమంది జంతిపోయి దొంగలు ప్రాణాపాయకరములైన ఆయుధములను ధరించి అర్ధరాత్రివేళ రెక్స్‌పోలీసుస్టేషనువారి అధికారప్రదేశములోని బుర్హాన్‌గ్రామములో రాంపాల్ సింగుఅనునాతనియింటిలో ప్రవేశించి, రాంపాల్ యొక్కయొక బంధువును వెంటవేసుకొని, ఇంకొక బంధువుకొరకు గ్రామమును జేసి సుమారు మూడువేలరూపాయల నగలు, సొమ్ములు తీసికొని పారిపోయిరి.

పస్తులచే ౨౦౦ మంది మరణము

కటకం, జులై ౧౦

నిన్నఒరిస్సారాష్ట్రపు అసెంబ్లీ సమావేశములో ప్రశ్నలసమయమున ప్రభుత్వమువారు ఈ రాష్ట్రములో పస్తులవల్ల ౨౦౦ మరణములు సంభవించినవని చాన్సలరు మేజిస్ట్రేటుగారు తెలియజేసినట్లు ఒక ప్రశ్నకుసమాధానమిచ్చినారు.

శ్రీసావిత్రీ కన్యాపాఠశాల

హైదరాబాదు (దక్కన్) నగరములో ౧ పత్తర్‌గట్టునందు ఉత్సాహముతో పాఠకులతోసహా యమునిచే ఒక సంవత్సరము క్రింద స్థాపితమై నాలుగుతరగతులతో నడుచుచున్న శ్రీసావిత్రీకన్యాపాఠశాలయందు రేపు ఆషాఢశుద్ధ ౧౦ సోమవారం సాయంకాలము ౫ గం॥ లకు ౧వ తరగతి ప్రారంభోత్సవము సభ పాఠశాల యొక్క ఉపప్రధానిగనున్న శ్రీ బి. లక్ష్మయ్యగారిచే జరిపింపబడును.

సుభాసుచంద్రబోసుగారు

జపానువారివార్తలద్వారా ఇంతవరకు కొన్నిదినాలనుండి బోసుగారు జపానులో నుండినట్లును, అక్కడినుండి ౩ జులైనాడు విమానములో సింగపూరుకువచ్చి చేరినట్లును తెలియవచ్చుచున్నది. జపానులోని ప్రధానమంత్రియగు టోజోతోను విదేశాంగమంత్రితోను కలిసి సంభాషించెనట.

బ్రిటిషు ప్రభుత్వముపై బ్రిటిషుకమ్యూనిస్టుల ఒత్తిడి

లండను, జులై ౧౦

జులై ౩ తేదీ శనివారమునాడు కమ్యూనిస్టుపార్టీవారి కాంగ్రెసు భారతదేశపరిస్థితినిగురించి వెంటనే ఆలోచించవలసినదనిపించిన, ఒకతీర్మానమును ఆమోదించినది. ఆతీర్మానములో బ్రిటిషుప్రభుత్వము భారతదేశముతో పరిష్కారమునకై వారలే మొదట ప్రయత్నించవలెననియు, అందుకుగాను ఈక్రింది చర్యలను గైకొనవలెననియు సూచనలు చేయబడినవి:—

ఫాసిస్టులకు వ్యతిరేకులైన రాజకీయఖైదీలనందరిని వదలిపెట్టవలెను. తాత్కాలికమైన జాతీయ, ప్రభుత్వమును స్థాపించుటకుఅంగీకరించవలెను. ఆలోచించుటకొరకై సూచనలుజేయుటకై అన్నిరాజకీయపక్షముల ప్రతినిధులకును సౌకర్యములు కలిగించవలెను. అట్టిభారతదేశపు జాతీయప్రభుత్వమును సంయుక్తజాతుల మిత్రమునుగ జేసికొని దానితో రాయబారములను జరుపవలెను.

ఆతీర్మానము ఢిల్లీని జె. ఆర్. స్కాట్ గారు ప్రతిపాదించుచు ప్రాతవ్యవస్థయు, ప్రాతపద్ధతులను పోవలెనని.

కృష్ణమీనన్ గారు ఉపన్యసించుచు వావెల్ గారిని భారతదేశానికి వైస్రాయిగానియోగించినను, ఇండియావిషయములో బ్రిటిషుప్రభుత్వపు వైఖరి మారలేదనిరి.

చాతుర్మాస్య మహోత్సవము

ఆషాఢ శు॥ పూర్ణిమ శ్రీ అహోబిల మఠాస్థానమున ౪౨-వ పట్టములో యతీంద్ర సింహాసనమునకు వేంచేసియున్న శ్రీలక్ష్మీనృసింహ దివ్యపాదుకాసేవక శ్రీవణ్ శఠకోప శ్రీశ్రీ రంగ శఠకోప యతీంద్ర మహాదేశికులవారికి శ్రీచాతుర్మాస్య సంకల్ప మహోత్సవము ఉపక్రమింపబడి తిరువళ్ళూరిలో జరుగును.

ప్రకటన

సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా లాభశెట్టి రాజన్నవా॥ సంగయ్యగుప్తగారు సాకీన్ ధరిపల్లి తాలూకవజిల్లా నిజామాబాదుగారు సంతానవిహీనులగుటంచేసి నన్ను దత్త పుత్రునిగా తీసుకొని శాస్త్ర సమ్మతంగా పెండ్లి వగైరా చేసి నేటికి (26) సం॥ వచ్చినది. అతనిసొత్తు సర్వం నాస్వాధీనంచేసినారు. ప్రస్తుతం తూంపల్లి కూనవెంకయ్యగుప్తగార్కి కుమార్తె జన్మించి తల్లి గతించినందున- మానాయన్న గారుపిల్లఅయిన రాజమణిని పెంచి సర్వంసొత్తు ఆట్టపిల్లపేరుతో అదాలతులో రిజిస్టర్ చేయదలచినట్లు తెలియ వచ్చినది. కనక ఏవిధమైన రిజిస్టరు వసియ్యతు వగైరా చేసియిచ్చిన బాత్తిలౌను. సర్వాధికారం నాయందు ఉండగా రెండోవారిహక్కులు ఎంతమాత్రం ఉండబోవు.

ఇట్లు

లాభశెట్టి నారాయణవా॥

రాజయ్యగుప్త

ధరిపల్లి తాలూక నిజామాబాద్-

యం. యస్. ఆనీగారికి క్రొత్తఉద్యోగము

క్రొత్తఢిల్లీ, జులై ౭

సిలోనుప్రభుత్వమువారి అంగీకారముతో సిలోనులో ఇండియాప్రభుత్వము యొక్క ప్రతినిధిగ యం. యస్. ఆనీగారు నియమితులైనట్లు ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించినారు.

దంగా నిబంధనలు
సంవత్సరము చందా, 8 పావలి రూపాయలు
ఆరు నెలలకు ,, 3-00-0 ,,
(ప్రభుత్వపు పంపిణీ ప్రకారం వేసవిలో...)
విడి ప్రతిక 0-0-3
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No19 | *Published on every Monday and Thursday Hyderabad Dn* | 12-7-1943

నయాకహానీ

ఉజ్జయినీ, మంగళవారమునాడు పత్రికా ప్రతినిధులకు "నయాకహానీ" అను చిత్రము చూపించి ఇప్పుడు ప్రభాత్ వారిచే ... చిత్రమని చెప్పవచ్చును. ఈ చిత్రములో మిస్ ... సంక్రాంతి కర, జైరాజ్ మరియు ... ముఖ్యపాత్రధారులు. ... కథానాయికా నాయకులు, చాలా మంచిగా తమపాత్రలను నిర్వహించినారు. ... పాటలు బాగున్నాయి. ... ఇందులోని ... మిక్కిలి బాగున్నది.

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము

(సుల్తాన్ బజారు హైద్రా. ద.)
... భూరి విరాళము

కొద్దికాలము క్రిందట ఆంధ్రభాషానిలయమున కు కార్యదర్శిగా పనిచేసియుండిన శ్రీ ... గారు 100 లను విరాళముగా ఇచ్చి, నిలయముపై తమకుగల అత్యంతాభిమానమును వెల్లడించిరి. సంస్థానాధీశ్వరులను, దేశముఖ్యులను ... తెలంగాణమునకు ... భాషానిలయమును ... సహాయముగా ప్రోత్సహించుచున్నాము.

బిమరు వేంకటశేషయ్య,
గౌ. కార్యదర్శి, 10-7-43

డిటెన్యూలైన పత్రికాజీవనము గలవారు

కరాచీ, జూలై 8
సింధు జర్నలిస్టులలో (పత్రికాజీవనము గలవారలు) అసోసియేషను యొక్క సమగ్ర సమావేశము ఆదివారం సాయంకాలము జరిగినది. ... సింధు ... యొక్క సంపాదకులైన ... సింధు ... సభవారు తీర్మానము చేసిరి.

ఖిలాఫతీదినములకు ఊరేగింపుపై లాఠీప్రయోగము

అహమ్మదాబాదు జూలై 8
... ఊరేగింపు ఒకటి ... పోలీసులు లాఠీప్రయోగము చేసి ... ఒకడు అరెస్టు చేయబడినాడు. (అ.ప్రె)

కరాచీ, జూలై 3
... వారిని కరాచీ జిల్లా ... ప్రవేశించరాదనియు ఒక ఆజ్ఞను జారీచేసినారు. (అ.ప్రె)

విషాదము

శ్రీ కుంటి రామన్నగారు కంగ్రెస్ ... ఉపాధ్యాయులుగ యుండి ... సంవత్సరములలో ఎంతయో వృద్ధికి తెచ్చి ... 2 గంటలకు ... వారి కుటుంబమునకు ... తెలుపుచున్నారు.

ఒక సభ్యుడు వెంటయ్య.

ప్రభు జన్మోత్సవమునకు ఖైదీల విడుదల

హైద్రాబాదు (దక్కను) జూలై 9
... ప్రభువుగారి జన్మదినోత్సవ సందర్భమున హైద్రాబాదు సెంట్రల్ జైలునుండి ... ఖైదీలను విడుదలచేయించినారు.

...

...

...

...

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B.